జమ్మికుంట : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు హేయమైన చర్య

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 5 : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో గురువారం మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారాహిల్స్ ఏసీపీ అనుమతితోనే ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కి వెళ్లారన్నారు. ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్తే విధులకు ఆటంకం కలిగించారని సీఐ ఫిర్యాదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి చుట్టూ 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజల పక్షాన ఉంటామన్నారు. ఇక్కడ కౌన్సిలర్లు ప్రతాప్ తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, ముక్కపల్లి కుమార స్వామి, బీఆర్ఎస్వీ నాయకులు విడపు అనురాగ్, శివసాయి, గాలి సాయి, అనుదీప్, విజయ్ ఉన్నారు.

జమ్మికుంట, డిసెంబర్ 5 : పిటీషన్ ఇవ్వడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గొడవ చేశారంటూ అరెస్ట్ చేసి, నిర్బంధించడం హేయమైన చర్య అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు నివాసంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడమే కాకుండా సంఘీభావం తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, గాజుల భాస్కర్, పాతకాల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు మద్ది సంపత్, బోగం వెంకటేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

చిగురుమామిడి, డిసెంబర్ 5: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో పావని ఆదేశించారు. బుధవారం విద్యార్థులు ఉడకని అన్నంతో పాటు వాసన రావడంతో తినలేక బయట పారవేశారు. విషయం ఎంఈవో పావని దృష్టికి రాగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేవరకు ఉన్నారు. నిర్వాహకులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భోజనం వాసన రావడంతో పాటు అన్నం ఉడకకపోవడంతో విద్యార్థులు భోజనం ఎలా తింటారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు పారవేసిన భోజనాన్ని కోతులు తినాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ నిర్వాహకుల పనితీరును చూడవలసిన ప్రధానోపాధ్యాయురాలు రమ్య ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, KANDHALA RAJASHEKAR REDDY, S/o. KANDHALA RAM REDDY, R/o. H.No. 2-23, Godiselapeta village, Endapalli mandal, Jagtial dist, TG, corrected as my spouse/wife name MANJULA KANDHALA in place of MANJULA MANJULA for passport (No: Y6573583) purpose.

CHANGE OF NAME
★Guguloth Padma W/o. Guguloth Gadhar (old name) H.No: 5-116/5, Badi Thanda, mandal Rudrangi, Rajanna Sircilla Dist. my Name was changed to GUGULOTH RAJITHA, W/o. GUGULOTH GADHAR (New Name)
NTK-335492

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పోలీస్‌స్టేషన్ పరిశీలన ..

రాంనగర్, డిసెంబర్ 5 : పోలీస్ శాఖలోని పలు విభాగాల్లో ఆరు నెలల పాటు శిక్షణ పొందేందుకు కరీంనగర్ కమీషనరేట్‌కు ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబిని కేటాయించారు. శిక్షణలో భాగంగా గురువారం ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి మహిళా పోలీస్‌స్టేషన్‌ను, షీ టీం కార్యాలయాన్ని సందర్శించారు. స్టేషన్‌లోని పలు విభాగాల పని తీరును తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సెయింట్ జాన్ పాఠశాలలో షీటీం ఏర్పాటు చేసి, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీలతతో పాటు ఏఎస్సై విజయమణి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గంగాధర, డిసెంబర్ 5: వెంకంపల్లి మాజీ సర్పంచ్ ముక్కెర మల్లేశం ఇటీవల ప్రమాదంలో గాయపడగా, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, రామిడి సురేందర్, ఎండీ నజీర్, వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, సముద్రాల అజేయ్ ఉన్నారు.

సీఎం కప్ మండలస్థాయి క్రీడా పోటీలు

మానకొండూర్, డిసెంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీఎం కప్-2024 మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వ హిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ క్రీడాంశాల్లో ఈ పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. గ్రామ స్థాయిలో 7, 8 తేదీల్లో నిర్వహిస్తారని తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శి, పీఈటీ/పీడీలను సంప్రదించాలని సూచించారు.

యువతి పెళ్లికి ఆర్థిక సాయం

గంగాధర, డిసెంబర్ 5 : కరీంనగర్ పట్టణానికి చెందిన ఇమ్మడోజు కల్యాణికి వివాహం నిచ్చయమైంది. నిరుపేద కుటుంబం కావడంతో మండలంలోని గర్శకుర్తి లయన్స్‌క్లబ్ సభ్యులు గురువారం గర్శకుర్తిలో యువతి కుటుంబ సభ్యులకు పుస్తె, మట్టెలు, వంట సామగ్రి అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులకు కల్యాణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు మిట్టపెల్లి రాజశేఖర్, సభ్యులు ఉన్నారు.

వీణవంక : సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల నిరసనల వెల్లువ

- సీఎం దిష్టిబొమ్మల దహనం
- ధర్నాలు, రాస్తాకోలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టులపై గురువారం జిల్లాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలతో హోరెత్తించారు. సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు.

వీణవంక, డిసెంబర్ 5 : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపుతూ, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీసులు అడ్డుకొని మంటలను ఆర్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారంటూ ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనుచితంగా ప్రవర్తించడంతో ప్రశ్నించినందుకు అక్రమ కేసు పెట్టి ఇంటిలోకి చొరబడి అక్రమంగా అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును సైతం అరెస్ట్ చేయడం సరైన పద్ధతికాదని ధ్వజమెత్తారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని విడుదల చేయాలని, లేకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నీల కుమారస్వామి, మోరె సారయ్య, మాజీ ఉపసర్పంచ్ భానుచందర్, గ్రామ అధ్యక్షుడు మహేశ్, నాయకులు కృష్ణచైతన్య, గొట్టుముక్కల రాజేశ్వర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, యాసిన్, రవీందర్, ఆశీర్వాదం, రవి, మధు పాల్గొన్నారు

ఎమ్మెల్యేల ఆరెస్ట్ అక్రమం..

తిమ్మాపూర్, డిసెంబర్ 5 : మాజీ మంత్రి హరీశ్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని మండలంలోని ఎల్ఎండీ కాలనీ వద్ద రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఉల్లంగుల ఏకానందం మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉండడంతోనే వారిని అక్రమంగా అరెస్టు చేయించారని, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వంతడుపుల సంపత్, మెంగాని రమేశ్, పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, ఎలుక ఆంజనేయులు, పొన్నం అనిల్, ఖమ్మం కృష్ణ, రాజేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టు హేయమైన చర్య

ఇల్లంతకుంట, డిసెంబర్ 5 : హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను ఖండిస్తూ ఇల్లంతకుంటలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. అరెస్టు చేసిన పాడి కౌశిక్ రెడ్డి, హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్ మాజీ ఎంపీటీసీలు విజయ కుమార్, చిన్న రాయుడు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : నిరసన తెలుపుతున్న శ్రేణులు

విద్యా పరిరక్షణలో ప్రభుత్వం విఫలం

విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్వై, బీఆర్ఎస్వీ నాయకులు

గంగాధర, డిసెంబర్ 5 : విద్యా పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్వై చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్ అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురువారం గంగాధర మండలంలోని మహాత్మాజ్యోతిబా పూలే బాలికల, బాలుర గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్‌ను సందర్శించారు. గురుకుల పాఠశాలల్లో సమస్య తెలుసుకోవడానికి వచ్చిన బీఆర్ఎస్వై, బీఆర్ఎస్వీ నాయకులను సిబ్బంది లోనికి అనుమతించలేదు. ఎవ్వరిని పాఠశాలలోకి అనుమతించొద్దని కలెక్టర్ నుంచి ఆదేశాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. దీంతో నాయకులు ప్రిన్సిపాల్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో పలువురు విద్యార్థులతో మాట్లాడడానికి అవకాశం ఇవ్వడంతో సమస్యలు అగిడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం కేసీఆర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తే వాటి నిర్వీర్యం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని దుయ్యబట్టారు. ఎక్కడా లేనిది కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక జీవోలు తీసి గురుకుల బాటను అడ్డుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తీర్చకపోతే కలెక్టర్ కార్యాలయంలో, డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వై మండలాధ్యక్షుడు సుంకె అనిల్, నాయకులు మామిడిపెల్లి అఖిల్, సముద్రాల ఓంకార్, జక్కుల వెంకటేశ్, జలెందర్‌రెడ్డి, జక్కుల వెంకటేశ్ ఉన్నారు.

పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలి

కార్పొరేషన్, డిసెంబర్ 5 : నగరంలోని టవర్‌సర్కిల్‌లో పారిశుధ్య సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ చాహత్ భజ్‌పాయ్ తెలిపారు. గురువారం నగరంలోని మార్కెట్ వాటర్ ట్యాంక్ సమీపంలో ప్రజా మరుగు దొడ్లను తనిఖీ చేశారు. అలాగే టవర్‌సర్కిల్‌లో పారిశుధ్య పనుల తీరును పరిశీలించారు. అనంతరం రేకుర్తిలోని ఇరిగేషన్ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టవర్ సర్కిల్‌లో పరిసరాలను, చెత్త కలెక్షన్ పాయింట్ల వద్ద చెత్త లేకుండా చూడాలన్నారు. రేకుర్తి ప్రాంతంలోని వరద నీటి కాల్వలో పేరుకపోయిన చెత్తను తొలగించాలని అధికారులకు సూచించారు. నగరవ్యాప్తంగా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అల్ఫోర్స్‌లో శతచండీ యాగం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 5 : కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నుంచి రుత్వికుల వేద పఠనంతో వైభవోపేతంగా శ్రీ శతచండీ మహాయాగం నిర్వహిస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అమ్మ వారి ఆరాధనతో అష్టఐశ్వర్యాలతో పాటు ఆయూరారోగ్యాలు సిద్ధిస్తాయని, తద్వారా శాంతియుతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. స్థానిక ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపా కటాక్షాలతో చండీ మాతను ఆరాధించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.

ఏం ఉద్ధరించారని విజయోత్సవాలు

హుజూరాబాద్ టౌన్/మానకొండూర్, డిసెంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఏం ఉద్ధరించందని సంబురాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి రేవంత్ సర్కార్‌ను నిలదీశారు. కాంగ్రెస్ వైఫల్యాలకు నిరసనగా గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో చేపట్టిన 'బీజేపీ పోరుబాట' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలన ఫేయిలయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కరివేద మహిపాల్‌రెడ్డి, మాడ వెంకట్‌రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు బాస్కరాచారి, అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్‌చంద్ర, ముత్యా జగన్‌రెడ్డి, దండు కొమురయ్య, అప్పని తిరుపతి, సొల్లు అజయ్‌వర్మ, రాపాక ప్రవీణ్ పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో బీజేపీ పోరుబాటలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సభ నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో- కన్వీనర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

7న బీసీ డెడికేషన్ కమిటీ పర్యటన

కలెక్టరేట్, డిసెంబర్ 5 : ఈ నెల 7న జిల్లాలో బీసీ డెడికేషన్ కమిటీ పర్యటించనున్నట్లు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం అనిల్ ప్రకాశ్ కిరణ్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో డెడికేషన్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో బీసీల వెనుకబాటుతనంపై అనుభవపూర్వక విచారణ జరుపనున్నారు. ఉమ్మడి జిల్లాలోని బీసీలు సమావేశంలో పాల్గొని తమ అభ్యర్థులు, అభిప్రాయాలు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పీజీ రెండో, నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల..

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ అటనామస్ కళాశాల పీజీ రెండో, నాలుగో సెమిస్టర్ ఫలితాలు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, ఎస్సారార్ కళాశాల అటనామస్ హోదాలో పీజీ మొట్ట మొదటి పూర్తిస్థాయి బ్యాచ్ ఫలితాలు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కళాశాలలో 11 పీజీ కోర్సులు నిర్వహిస్తున్నట్లు, వీటి ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు. పీజీ రెండో సెమిస్టర్‌లో 254 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 198 మంది విద్యార్థులు 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. పీజీ నాలుగో సెమిస్టర్లో 247 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 214 మంది విద్యార్థులు 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. పీజీ విద్యార్థులు exambranch.com వెబ్‌సైట్‌లో తమ ఫలితాలను చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు టీ కరుణాకర్, డాక్టర్ ఎం మల్లారెడ్డి, టీజీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, అకాడమిక్ సమన్వయకర్తలు ఏ శంకరయ్య, డాక్టర్ కట్ట వేణు, అటనామస్ సమన్వయకర్త డాక్టర్ వంగల శ్రీనివాస్, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హర్ప్రీత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం

జమ్మికుంట, డిసెంబర్ 5: పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రపంచ నేల దినోత్సవం, ప్రకృతివ్యవసాయ ప్రారంభోత్సవం, గ్రామ నవనిర్మాణ సమితి స్వర్ణోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కమిషన్, చైర్మన్ కోదండరెడ్డి హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమ సంఘాలు, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ వ్యవసాయ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులందరూ సమష్టిగా ప్రకృతి వ్యవసాయం కనుమరుగవకుండా ఉండేలా కృషి చేయాలని తెలిపారు. ఏటీఏఆర్ఐ డైరెక్టర్ జోన్ ఎక్స్ హైదరాబాద్ డా.షేక్ ఎన్ మీరా మాట్లాడుతూ రాష్ట్రం వ్యవసాయ అభివృద్ధిరైతుల సంక్షేమం దేశానికి వన్నె తెచ్చేలా 3-4 సంవత్సరాలలో ఏ విధంగా కార్యాచరణ నిర్వహించాలో దృష్టి సారించాలన్నారు. రైతు సంక్షేమ సభ్యులు ఎం భవానిరెడ్డి, కేవీకే ప్రధానకార్యదర్శి విజయ్‌గోపాల్‌రెడ్డి, సీనియర్ సైంటిస్ట్ డా.వెంక టేశ్వర్‌రావు, కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

గంగాధర, డిసెంబర్ 5: ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని గంగాధర, కురిక్యాల, మల్లాపూర్, బూరుగుపల్లి, గర్శకుర్తి రైతు వేదికల్లో నేల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే నష్టాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ వివరించారు. నేల ఆరోగ్యాన్ని పెంచడానికి సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువులను వాడాలని సూచించారు. ఏఈవోలు వెంకట్, గోపిచంద్, రమ్య, వంశీ, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 2 : తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల నగునూర్‌లో ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ టీ మాలతి, వైస్ ప్రిన్సిపాల్ జీ సమత, ఎస్ పద్మజ, గీతారాణి, పీ ప్రవిత, ఏ సంధ్యారాణి, ఎస్ శ్రీలత పాల్గొన్నారు.

మానకొండూర్, డిసెంబర్ 5 : ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మట్టి దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వలంటీర్లు మట్టి ప్రాముఖ్యత, దాని సంరక్షణ, పర్యావరణ రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చాణక్య, వేద పాఠశాలల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, శ్యాంసుందర్‌రెడ్డి, బాలుర ఉన్న పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఈషా వలంటీర్లు శ్రవణ్, మధుకృష్ణ, శ్రీతేజ, ప్రణయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని బద్దిపల్లి రైతు వేదికలో గురువారం ప్రపంచ నేలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో నాగులమల్యాల, బద్దిపల్లి, కొండాపూర్ గ్రామానికి చెందిన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, భూసార కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పి మధూకర్‌రావు, ఎ విజయభాస్కర్, జి ఉషారాణి, డి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపులపై ప్రభుత్వం, కలెక్టర్ దృష్టి పెట్టాలి

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కొత్తపల్లి, డిసెంబర్ 5 : హెల్త్ సబ్ సెంటర్ల విద్యుత్ బిల్లుల చెల్లింపులపై ప్రభుత్వం, కలెక్టర్ దృష్టి పెట్టాలి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అమృత్ పథకంలో భాగంగా కొత్తపల్లిలో నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంక్ పనులకు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుకున్నామని, అద్భుతమైన రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, 24 గంటల తాగునీటి సరఫరాకు అప్పుడే నిర్ణయించామన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, తాను కలిసి కొత్తపల్లి పట్టణంతో పాటు రాణీపూర్ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు రూ.26 కోట్ల నిధులతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. 9 నుంచి 12 నెలల కాలపరిమితితో ఈ పనులు పూర్తయి ఇంటింటికీ తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్ల విద్యుత్ బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు పడుతున్నాయని, నిరుపేదలకు వైద్య సేవలందించే వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించి, నెల నెలా విద్యుత్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, దీనిపై కలెక్టర్ చొరవ తీసుకోవాలన్నారు. సంవత్సర కాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అరిగోసలు పడుతున్నారని, కరీంనగర్‌కు నిధుల కేటాయింపులో వివక్షపై రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు.మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కౌన్సిలర్లు వాసాల రమేశ్, మానుపాటి వేణుగోపాల్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నగరంలో ట్రేడ్ లైసెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కార్పొరేషన్, డిసెంబర్ 5 : నగర పరిధిలోని వ్యాపార, వాణిజ్య షాపుల ట్రేడ్ లైసెన్స్‌పై పారిశుధ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ చాహత్ భజ్‌పాయ్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం పారిశుధ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని వివిధ వ్యాపార దుకాణాల కొత్త ట్రేడ్ లైసెన్స్ దరఖాస్తులను, రెన్యువల్ పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటివరకు లైసెన్స్ లేని షాపులను గుర్తించి నగర పాలక సంస్థ నియమ నిబంధనల ప్రకారం లైసెన్సులు జారీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, ఇన్‌చార్జి ఆర్‌వో సునీల్, పారిశుధ్య సిబ్బంది వెంకన్న, శ్రీధర్, శ్రీనివాస్, నరోత్తంరెడ్డి, మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

9న ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు

కొత్తపల్లి, డిసెంబర్ 5 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌సీఏ జరిగే అండర్-14 టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన క్రికెట్ జట్టును ఈ నెల 9న ఎంపిక చేయనున్నట్లు జిల్లా అధ్యక్ష క్యాదర్శులు ఆగంరావు, పి మనోహర్‌రావులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్‌కార్డుతో కరీంనగర్‌లోని కేడీసీఏ మైదానం వద్ద రిపోర్ట్ చేయాలన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 8688768775ను సంప్రదించాలన్నారు.

ఐదు ప్రభుత్వ కొలువులు సాధించిన యువకుడికి సన్మానం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 5 : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని సంఘ భవనంలో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సోరుపాక రాజశేఖర్‌రావును గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీ కిషన్‌నాయక్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో ఒక్క నౌకరి కొట్టడమే అసాధ్యం అని, అలాంటిది ఐదు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎం మల్లిక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం నాయక్, జిల్లా వ ర్కింగ్ ప్రెసి డెంట్ యాలాల నర్సింగ్, ఉపాధ్యక్షుడు సురేశ్, రంగన్న, ఐలన్న పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్ఎంను కలిసిన డీఎంలు

తెలంగాణచౌక్, డిసెంబర్ 5 : ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ మేనేజర్ బీ రాజును రీజియన్ పరిధిలోని వివిధ డిపో మేనేజర్లు బస్టాండ్ ఆవరణంలోని ఆర్ఎం కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందిజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎంను కలిసి వారిలో నాగభూషనం-గోదావరిఖని, వెంకటేశ్వర్లు-హుస్నాబాద్, రవీంద్రనాథ్-హుజూరాబాద్, విజయమాధురి-కరీంనగర్ డిపో-1, మల్లయ్య -కరీంనగర్‌డిపో-2, శ్రవణ్‌కుమార్-మంథని, సునీత-జగిత్యాల, మనోహర్-కోరుట్ల, దేవరాజు-మెట్‌పల్లి, ప్రకాష్ రావు-సిరిసిల్ల, శ్రీనివాస్-వేములవాడ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అల్ఫోర్స్ కళాశాలలో లియో దినోత్సవం


కేక్‌కట్ చేస్తున్న అతిథులు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 67వ అంతర్జాతీయ లియో దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ కోదండరాం హాజరై కేక్ కట్ చేసి, వేడుకలను ప్రారంభించారు. లియో ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను వివరించుతూ, 150 దేశాల్లో వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవలకు లియో క్లబ్ అందిస్తున్న విశేషాలను ఆయన ప్రస్తావించారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన లయన్ వీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వేడుకలు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల యొక్క సామాజిక బాధ్యతను, విద్యార్థుల్లోని ప్రతిభను ప్రపంచానికి తెలియజేసేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ బీ మధుసూదన్ రెడ్డి, కే నవీన్, ముస్కాన్ ఫాతిమా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీట్

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 5 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వీ ఆంజనేయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్సై పీ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. రాబోవు 90 రోజుల ప్రణాళిక, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా అధ్యాపకులు చేస్తున్న కృషిని వివరించారు. మొబైల్ వాడకంతో కలిగే దుష్పరిణామాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కళాశాలలో చేపట్టే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలపై తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై వినోద్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.